నాన్నతో ఒక రోజు

పిల్లలు బడికి, ఆయన ఆఫీసుకి వెళ్ళటంతో తలుపులు వేసుకుని, తీరుబడిగా బీరువా సర్దుదాం అని కూర్చున్నాను. బీరువా సర్దుతుంటే అడుగున నా డైరీ కనిపించింది. ఆప్రయత్నంగా నా చేతులు దాన్ని తెరిచాయి.

జనవరి 1:

డైరీ కోసం చిన్నన్నయ్య, నేను పోట్లాడుకున్నాము. అన్నయ్యకి బాగా కోపం వచ్చింది. 'చూడు, నేను డాక్టరయ్యాక కండ ఊడి వచ్చేంత గట్టిగా మీకు ఇంజెక్షన్ నిస్తాను' అని ప్రతిజ్ఞ చేశాడు. "సుజ్జీ! నీ వేం భయపడకు. ప్రపంచంలో ఏడొక్కడేనా డాక్టరు? నిన్ను బ్రహ్మాండమయిన డాక్టరు దగ్గిరికి నేను తీసుకెళతాను" అని పెద్దన్నయ్య రాతి విరిచి ముందుకు రావటంతో ధైర్యంగా డైరీ తీసుకున్నాను. అమ్మకూడా నన్నే సపోర్టు చేసింది, పాపం, అమ్మకి 'అదెవరో రచయితలా' నా రచనా కెరీర్‌కూడా డైరీతో ప్రారంభం అవుతుందని ఆశ.

జనవరి 10:

అన్నయ్యతో పోట్లాడి డైరీ తీసుకున్నాను కాని, ఏం వ్రాయాలో తెలియటం లేదు. ఇద్దరూ హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఏం తోచటం లేదు. తమ్ముడున్నాడు కాని, ఏం లాభం? ఎంత సేపూ వాడి క్రికెట్ గోల, వాడి ఫ్రెండ్సు గోల.

జనవరి 29:

సాయి పరిగెత్తుకుంటూ వచ్చి 'అక్కయ్యా నాకు నిజమైన స్నేహితులు మధు, సురేందర్ అనే చెప్పాను కదా. కాని, ఇవ్వాళ స్కూల్లో రమేష్ అని కొత్త స్టూడెంట్ జాయిన్ అయ్యాడు. అప్పుడే వాడు నా బెస్ట్ ఫ్రెండు అయిపోయాడు. వాడికూడా నా లాగే క్రికెట్ అంటే మహా పిచ్చి. నా కిప్పుడు నిజమైన ఫ్రెండ్సు ముగ్గురూ" అంటూ మహా సంతృప్తిగా చిదానందంతో చెప్పాడు. ఈ విషయంలో మాత్రం నాకు వాడిని చూస్తే ఒళ్ళు మంట. వాడి స్నేహితుల సంఖ్య మార్కెట్టులో రేటులా, శుక్లపక్ష చంద్రుడిలా పెరిగిపోయి, మళ్ళీ వాటి లాగే తరుగుతూ ఉంటుంది. ఇవ్వాళ క్లాస్సులోనున్న వాడు రేపు నైబర్ అవుతాడు. రెండవ పేపరింగ్ డ్రెస్సులా, ఏదీనూ.

ఫిబ్రవరి 12:

నా ప్రిడిక్షన్ నిజమయింది. రమేష్‌కి, పిడికి పోట్లాట వచ్చి వాడింకొక టీమ్‌ని ఏర్పాటు చేశాట్ట. పాపం,

కొమ్మట్లాజు ప్రసన్న

సాయి నిప్పు తొక్కిన కోతిలా గెంతుతున్నాడు. ఆ కోపంలో వంద పేజీల కథ వ్రాసి పడేశాడు. దాన్నిండా క్రికెట్ గోల. మధు, సురేందర్, రమేష్, శేఖర్... బాబోయ్. కాకిలా ఎప్పుడు వాళ్ళ పేర్లు చెవి కింద అరుస్తూ ఉంటాడుకాని, మరిచిపోయాను వాళ్ళ లిస్టు. వాళ్ళ గోలే. చదవమని నా కిచ్చాడు. రెండు పేజీలు చదివి రెండు అనాసిన్లు వేసుకుని 'బాగానే ఉన్నట్టుగా ఉందిరా' అంటూ ఆయుదం తాగిన ముఖం పెట్టి ఇచ్చాను. (వాడే అన్నాడు ఆ ముక్క) అమ్మ మాత్రం మహా ఆనందించింది. ఇది వాడి రచనా జీవితానికి తొలిమెట్టు అని అమ్మ అమూల్యాభిప్రాయం. ఈ జిడ్డుగాడు కవి అయితే మాత్రం నిజమైన కవు లందరూ పసిఫిక్ మహా సముద్రంలో ప్రాణ త్యాగాలు చేసు కు చూరు ఇది నిజమా! వాడిదా! (అచేతన స్థితి.)

ఫిబ్రవరి 20:

అమ్మకు రాసు రాసూ కథలు పిచ్చి, కవిత్వపు పిచ్చి ఎక్కువై పోయింది. అయ్యగారు, ఇంకా తాతగారు ఇద్దరూ కవులే. 'ఏళ్ళకి ఆ వాసనపూడా రాలేదు' అంటూ నా మీద విసుగు. వాళ్ళ పిల్లలే కదా అమ్మా, నాన్నగారూ! వాళ్ళకే రాని కవిత్వం ఒక జెనరేషన్ గాప్ దున్న మాకు ఎలా వస్తుంది? అయినా కవిత్వం ఏమైనా వీరిత్వమా వారసత్వంగా రావటానికి, అర్జునుడి కొడుకు అభిమన్యుడు వీరుడే కాని, అష్ట దిగ్గజాల పిల్లలు కవు లయినట్టుగా ఎక్కడా లేదే.

ఫిబ్రవరి 25:

విచిత్రం. భోజరాజు కథలో విక్రమార్కుడి సింహాసనంలా, అమ్మ పూజ గదిలో ఉన్నంత సేపూ జిల్లెళ్ళ మూడి అమ్మలా చిరునవ్వు లొలికిస్తూ, వంటింట్లో ఉన్నంతసేపూ మమ్మల్ని సాధిస్తూ ఉంటుంది. "ఏమిటయ్యా నీ లీల? కృష్ణా."

ఫిబ్రవరి 27:

నత్తగుల్లల్ని ఒక చోట, నవరత్నాల్ని ఒక చోట అంటూ అమ్మ మనమ్మల్ని తిట్టటం ఇవ్వాళ అక్షరాక్షరాలా నేను వినటం. ఎంతసేపటికీ మమ్మల్ని నత్తగుల్లలు అంటుంది కాని, నవరత్నాలు పేరో చెప్పదు. మే పని అయినా కానీయండి నా వాళ్ళు అమ్మనాన్నా, వాళ్ళు చెప్పేవన్నీ మాత్రం నవరత్నాలు కాదు అని మా ఎనిమిది మంది నిరాభిప్రాయం.

మార్చి 1:

పరీక్షలు దగ్గిర కొస్తున్న కొద్దీ పెద్ద పాపకి చదువు మీద శ్రద్ధ తగ్గి మంగళం పాడి పట్టుకుంది. ఎక్కడ కూర్చున్నా, నిలుచున్నా, నోరు తెరిచి, గాలిలో చుక్కలు పెట్టి న్యాసిలా ఎడంచేత్తో, కుడి చేత్తో మంగళం చేసేస్తుంది. రేపు ఉదర కుహరంలో ఎన్ని జీవరాసులు చేరాయో? నిలువు, విద్దూరాంకు పంపితే చేయగలుగుతారా? ఏదో! వారి చిత్తం, నా భాగ్యం అన్నట్టు, అమ్మ ఆరవై నాలుగు కళలలో మంగళం ఒకటా? కాదా? అని నాన్నగారితో తీవ్రంగా వాదోపవాదాలు జరిపి, అందులో ఇదికూడా ఉండి ఉండొచ్చు అన్న నిర్ణయానికి వచ్చి, పెద్ద పాపకి తన సంప్రదాయ వివాహాన్ని అందిస్తున్నది.

మార్చి 10:

తెలుగు మాస్టారు చెప్పిన శ్లోకం పాఠం పరీక్షలేక పత్రికలో కనీసం పేరు అయినా కనిపిస్తే తాత్కాలిక కోపశాంతి అయిపోతుంది ఏనాడు దినపత్రికకి, ప్రభకి "మా (మా) వాకపత్రికలో ప్రచురించి నాకు నమస్కరించి అయిదారుగురు కవులతో పాటు మీ పేరు నైతిలి" అని సుదీర్ఘ సమాసంతో వ్రాసి పంపించాడు. కాని, దాన్నిద్దరూ కలిసి నా మీద కన్ను కట్టిన వాళ్ళురా కనీసం ఉత్తరంకూడా పబ్లిష్ చేయలేదు. "పరువూ! పందభాగ్య రాలనైతిని కదా."

ఏప్రిల్ 3:

ఇవ్వాళ సాయి సూపారుగా పరిగెత్తుకుంటూ వచ్చి "అక్కయ్యా! నేను అచ్చు పెద్దన్నయ్యలా ఉన్నానట కదా" అని యమ ఫోజులో అడిగాడు. బట్టలు మాత్రం బ్రహ్మాండంగా ఉన్నాయి. 'ఉమ్మడు తన వాడైనా ధర్మం చెప్పాలి' అన్న సూత్రాన్నిను సరించి "ఏమనుకోకు. ఈ తెల్లటి బట్టల్లో హోటలు బట్లరులా ఉన్నావురా" అని చెప్పాను. వాడికి బాగా కోపం వచ్చింది. 'నీవు నా అక్కవు కాదు, గుంట సక్కువి. పెద్దయిన తరవాత నీ ఇంటి మీద కాకి నా ఇంటి మీద వాలడానికి వీల్లేదు పో!' అన్నాడు. (నా ఇంటిమీద కాకిని వాడెలా గుర్తు పడతాడు చెప్మా?) కాకు దెయ్యకుండా అనవసరంగా, నేనే వాలాలాగు అని చెప్పాను. "రా! నీ కెంపు కాళ్ళు విరగ్గొడతాను" అని గ్రహణ పట్టాడు. ఎంతయినా పెద్దదాన్ని కదా, అంత మా అనవచ్చా? అందునా పవిత్ర భారత దేశంలో పుట్టి!

ఏప్రిల్ 10:

ఏమయినా సరే, కథ వ్రాయాలని అని డిసైడ్ చేసుకున్నాను. కాను చెప్పిన అమెరికన్ సెనేట్‌లా, యునీక్‌గా ఉండే కథ వ్రాయాలని తెగ ఆలోచించాను. మొదట్లోనే అలాంటివి వ్రాయటం అసాధ్యం అని గ్రహించి "పరంధామయ్యగారు పడక కుర్చీలో కూర్చున్నారు. వంటింట్లో నుండి భార్య శాంతమ్మ పాట లీలగా వినిపిస్తుంది. గోడ గడియారం తంగు తంగున పది గంటలు కొట్టింది. ఆయన మనసు గతంలోకి పరుగెత్తింది" అని కథ మొదలెట్టాను. గతంలో ఏం చేశాడో, ఏం చూశాడో, ఎలా వ్రాయాలో అర్థంకాక, ఆ బాగుండే, ఆయన గతం నా కెలా తెలుస్తుంది అని సమాధాన పడి ఆ ప్రయత్నం విరమించాను.

ఏప్రిల్ 15:

పెద్దన్నయ్య రాజాజీ కథల పుస్తకం తెచ్చి 'నాగింగ్' కథ చెప్పాడు. ఇద్దరం ఉమ్మడిగా ఆశ్చర్యపోయాము. అమ్మ సంగతి ఆయన కెలా తెలిసిందని? ఆయనకు కర్ణ పిశాచి ఉందేమో అన్నాము మేము సందేహంగా. కాను, ఆయన

సరోవరం చుట్టూ... ఫొటో—బి. కృష్ణారావు. (బిరోహాల్)

'హెల్త్‌క్విజ్'

NO. 36

గ్లూకోవిటా గ్లూకోస్ ఫ్లేవర్

అధికంగా తీపి పదార్థములు తినడం వలన కడుపులో పురుగులు (వర్మ్స్) కలుగును.

© RANG REKHA FEATURES PVT. LTD., 1977

A

B

మరణించిన కడుపులో పురుగుల ఉనికి నిర్ధారించుటకై పురుగులతో బాధపడిన మనిషి మూత్రపిండాలు కాక ఇంటి లోని రెండవ తరం వారికి పరీక్ష చేయవలెను.

C

మాకు చేరిన మొదటి సరియైన జవాబులు గల 10 ఎంట్రీలకు 100 గ్రాముల 'గ్లూకోవిటా గ్లూకోస్' ప్యాకెట్లు పారితోషికముగా పంపబడును.

హెల్త్ క్విజ్ నం 34 లో 'A' తప్పు ప్రతి కొక్కెరాయి వలన రేబిస్ సంభవించు నదు

డా. సిద్ధప్రభు

కడుపులో పురుగులు, తీవ్రతరమైన బలహీనత, తక్కువ తూకం కల్గించుట మరుగుజ్జు పిల్లలలో ఆయుష్షును కూడా కల్గించును.

ఇందులో పేర్కొనబడిన మూడు విషయాలలో ఒకటి తప్పు కావచ్చు. తప్పయినచో సరియైన జవాబు వ్రాసి ఈ కూపన్‌ని పూర్తి చేసి ఈరోజే క్రింది అడ్రసుకు పంపండి

అన్ని కలర్ స్టేట్‌మెంట్ A / B / C * తప్పు

సరియైన జవాబు పత్రికలో ప్రచురించబడినది

* తప్పుడుదానిని కొట్టివేయండి.

Health Quiz/ హెల్త్‌క్విజ్
Post Box No. 7004
Bombay-400 028.

పూర్తి పేరు _____

చిరునామా _____

హెల్త్ క్విజ్ నంబరు 36 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 38 తొబాటు ప్రచురించగలము

అమ్మకూడా మన అమ్మ లాంటిదేనో అన్నాడు అన్నయ్య. బ సెకం డిట్.

ఏప్రిల్ 20:

అమ్మ నాన్నగారితో వాదనలో గెలిచి, నా కిష్టమయిన నీలం రంగు వీర కొన్నది. అమ్మ పాపం, మంచిదే.

అమ్మ, వైనస్ కథల పిచ్చి- వెరీ గుడ్!

అమ్మ, ఫ్లస్ కథల పిచ్చి, ఫ్లస్ కథల పిచ్చి! అమ్మో... వెరీ డేంజరస్.

మే 8:

వేపచెట్టు కింద కూర్చుంటే అన్నయ్య, 'వెన్నెల చాలా చక్కగా ఉంది కదా' అన్నాడు. ఎలాగయినా కవిత్వంలో పడాలని తాపత్రయపడుతున్న నేను 'వెన్నెలయిన అది ఏమి వెన్నెల? గుడ్డి వెన్నెల' అన్నాను. అన్నయ్య నవ్వుతూ 'ఈ నాడు విదియ. అయినప్పటికీ నువ్వు చెప్పినట్టు కొన, వెన్నెల బాగానే ఉన్నది' అని సమాధానం చెప్పాడు. 'బాగు అన ఆమడ దూర మందున్న వస్తువులు కానిపించు వేళా?' అంటూ గ్రాంథిక ధోరణిలో కాసేపు పరదాగా మాట్లాడుకున్నాము.

మే 15:

విజ్ఞ సంగీతం ప్రాక్టీసుతో ఇంటిల్లపాదిమీ చస్తున్నాం, ఎక్స్‌ట్రాడింగ్ అమ్మ. 'సా. . . . ఆంధ' అంటూ ఆవు దూడలా అరుపుతో పాటు, ఇప్పుడే సంగీత సామ్రాజ్ఞిలా పోజు. నాన్నగారి గోం— దీని సంగీతపు రొద కాదు కాని, పేషంట్లు పరిగా రావటం లేదని. అందరం కలిసి మెలిసి కృషి చేసి మొత్తానికి సంగీతం మాస్టర్ని రాకుండా చేశాం. "ఐకమత్యమే కదా మహాబలము."

జూన్ 21:

బాబోయ్! కబుర్లలో పడి ఎన్ని రోజులు వ్రాయటం నెగ్లెక్టు చేశాను. చిన్నప్పయ్య తిట్టాడు, రోజూ వ్రాయాలి కాని,సంవత్సరాని కో సారి వ్రాస్తావేమిటి? అంటూ. ఇవాళ ఎంతో ఆపేక్షగా దగ్గరికి పిలిచి 'అమ్మడూ, డైరీ వ్రాస్తున్నావా? అయితే, అమ్మకి మలో పేరు 'ఫ్లోసన్ జోగార్గరీ' అని వ్రాయమని సలహా ఇచ్చాడు. ఎవ రా మిసెస్? ఏమా కథ?

జులై 1:

పాత ఆల్బమ్ తిరగేస్తూ వీణ వాయిస్తున్నట్లున్న తన ఫోటో ఒకటి చూపించి, సదీర్ఘంగా నిట్టూర్చి 'నేను చిట్టిబాబంత ప్రసిద్ధి పొందాలి సింది, మా నాన్నగారు చిన్నప్పుడే పెళ్ళి చేసి సంసారంలో పడేశారు' అని బోలెడు బాధ పడింది అమ్మ. పాత పగని మరిచి పోయినతప్పుడు "అక్కయ్యా! సినిమాలో హీరోయిన్‌లా వీణ దగ్గర ఫోటో తీయించుకున్నట్లు నాకూ వాయించటం వచ్చినట్టు లెక్కేనా" అని చెవి దగ్గర గుసగుసలు. జిడ్డుగాడి బుర్ర అప్పుడప్పుడు బాగానే పని చేస్తుంది.

జులై 26:

నాన్నగారు పాపం— అమ్మ కోసం సాయిబాబా మీద ఒక పాట వ్రాసి పడేశారు. (ప్రిస్క్రిప్షన్లు వ్రాసే చేయి కదా. ఆ పాట సృష్టికి ఎంత టైమ్ పట్టిందో? లేకపోతే పెళ్ళయిన ముప్పై ఏళ్ళ నుండి ట్రై చేస్తున్నారా?) అమ్మ వసంత కాలంలో మామిడి చిగుళ్ళు తిన్న కోయిలలా, రాగాలు కూర్చి, ఒకసారి కళ్యాణి రాగంలో, ఇంకొకసారి కాంభోజి రాగంతో ఆ పాట తెగ పాడేస్తుంటుంది.

జులై 30:

నాకు ఇన్ని ప్రశ్నలతో పచ్చి "వీరాంజ

నేయా. పరు మావనేరా'' అంటూ అమ్మ పిల్లవుని ఆంజనేయుడి మీద పాలు బ్రాస్తే 'నోర్మూయ్, నెఱ్ఱ పాలూనా నువ్వూను. ఆంజనేయుడు పరు బ్రాస్తే నీ కుంటూ కోతి పిల్లలే పుడతారు' అని తిట్టాడు పిన్నాన్నయ్య. ''ప్రతిహత నమంగళం.''

ఆగస్టు 6:

'నిరుపహతిస్థలంబు' ఉంటే నన్నా కవిత్వం వస్తుందేనా నని, 'ఒరేయ్ సాయీ, లేవు రంగప్ప చెరువుకి వెళదాం రా' అన్నాను. 'అమ్మాయ్, నీ కిదేం బుద్ధే. నీళ్ళు నీ పాదాల వరకొచ్చాడా రావే' అంటూ శోకాలు మొదలెట్టాడు. వెధవ. చచ్చు జోకులూ వీడూ.

ఆగస్టు 10:

నేను, సాయి కలిసి ఒక కథ గురించి ప్లాను వేశాము. మామూలు కథ ఎలానూ వ్రాయలేనని తేలిపోయింది కాబట్టి, కనీసం సినిమా కథ అయినా వ్రాయా అని, దాన్ని వెంకటేశ్వరుడికి అంకితం చేయాలని సంకల్పించుకున్నాను.

'ఒరేయ్, మన హీరోయిన్ కో అన్నని ఉంచుదామా, అమ్మా నాన్నలని ఉంచుదామా?'' అని అడిగా నేను.

'సరదాగా ముగ్గురి ఉంచుదామే' అని ఉబలాట పడ్డాడు వాడు. వాడి సినిమా అజ్ఞానానికి నేను ఎంతయినా చింతించాను. ''అది కాదు, చిట్టి నాన్నా. ఆ ముగ్గురిలో ఎవరో ఇద్దరు కాని, లేక ఒక్కరు కాని ఉండవచ్చు, ముగ్గురూ ఉండటానికి వీల్లేదు'' అని గీరోపదేశం చేశాను. అదీకాక ఒక్క అన్నయ్య మాత్రమే ఉంటే భోలెడు వద్దాన్ టేజెస్. ఇద్దరికి కలిపి రెండు మూడు పాటలు పెట్టవచ్చు. వాళ్ళ అనురాగాన్ని, అప్యాయతలని, ఆప్యాయతని వగైరా... వగైరా అని రకరకాల భంగిమల్లో చూపించవచ్చు. అమ్మ నాన్నల ఫోటోల దగ్గర సోలోగా, డ్యూయెట్‌గా ఇద్దరిని డైలాగ్స్ ఉంచవచ్చు. కాబట్టి మా హీరోయిన్‌కి అన్నయ్యనే పెళ్ళెట్టు చేశాను.

మరి హీరోయిన్ పిడదుంటే వెర్రైటీ వీరలు మార్చడానికి అవకాశం ఉండదు. అప్పుడు ఆతాళ్ళ కల్చర్ నిల్...వేర్ ఫోర్ హీరోనే పిడగా ఉంచడానికి ఇద్దరం ఏకగ్రీవంగా అనుకుంటాము.

తరువాత ప్రాబ్లెమ్ హీరో హీరోను పిరపంగా, మరి పిరని అంత వర్రన్నని ఎక్కడ, ఎలా కంటాడు? ఆ మాటకి వస్తే బి. ఎ. డిటేలులేనా? పాడా పుడిగా పల్లెటూరి నుండి దిగుతుంటే ఎక్కడున్న హీరో డాన్ కట్టటం తోటా...

'ఆగాగు, అక్కయ్యా. ఆ మాటకొస్తే బి. ఎ. ఏమిటే?' అంటూ తేలుకుట్టిన దాడిలా ఒకటే చిందులు సాయి.

సినిమా ట్యూ కాస్యం కాని, ట్రాజ్ కాస్యం కాదు. ప్రేక్షకులు వాళ్ళతో పాటు కష్ట సుఖాలు సమంగా అనుభవిస్తూ, రసానుభూతితో ఇలాంటి పిచ్చి ప్రశ్నలు మొదలు, నేయరు, నేయబోరు అని ఘంటా పథంగా చెప్పేశాను.

లేక హీరోయిన్ సాలాల గుప్పెంటు, తోటర్లో, నడుర్లో పాట పాడుకుంటూ... పుంటూ, గెంతులు వేస్తూ... వేస్తూ రాయి విసిరితే, అది హీరో చేతికి తగిలితే బోలెడు బాధ పడిపోయి, వీర పర్రున చింపేసి తల్కి కట్టు కడితే అప్పుడు...

ఆరిపోయిన నులాబాలా మొహంపెట్టి ''అదేమిటే? పాట పాడేటప్పుడు ఆ హీరోయిన్ దగ్గర కత్తెరుందా?'' అని అడిగాడు సాయి.

ఈ సారి తెల్లబోవటం నా వంతు అయింది. ఎందుకురా? అన్నాను పీరపంగా. మరి పీరని అంత వర్రన

కోతులూ కొంగలూ... సౌజన్యం—ఎన్. ఎస్. ప్రసాద్ (ఆంధ్రజ్యోతి)

ఎలా చింపింది? అయినా, చేతికి దెబ్బ ఏమిటి? తలకి కట్టేమిటి? అని నన్నొక వెర్రి వెంగళాయి కింద జమ కట్టి ప్రశ్నల వర్షం కురిపించాడు.

నీ వలా మధ్యలో పిచ్చి ప్రశ్నలు వేస్తూ కూర్చుంటే మన కథ సంవత్సరానికికూడా సాగదు. నోరు మూసుకుని వినుము — అని మొండిగా చెప్పేశాను. మంచి బాలుడు రాములా కూర్చున్నాడు.

ఇంకేముంది? వాళ్ళిద్దరూ హాసేన్ సాగర్ బస్సర నావలో పాటలు పాడుతూ, వసంత వాగు దగ్గర పరిగెడుతూ, బెజవాడ గాంధీ హిల్ రైల్లో విహరిస్తూ అజంతా గుహల్లో ఆఖరి చరణం పాడుతారు. తీరా చూస్తే హీరోయిన్ ప్రేమించింది వాళ్ళన్నయ్య శత్రువుని.

పాపం! వాళ్ళన్నయ్య అంత మంచి వాడు కదా. మళ్ళీ వాడికి శత్రు వేమిటి? అని తమ్ముడు కథ మధ్యలో వాడి విశాల హృదయం చూపించాడు.

నేను సహనం విమ్గా, సగం కోపంగా— "నిజానికి వాడి శత్రువు కాదులే, వాళ్ళ నాన్న శత్రువు. పూలు, పళ్ళు పట్టుకుని సంబంధం ఖాయం చేయడానికి వచ్చి, హీరో ఇంట్లో ఫోటో చూసి గుర్తు పడతాడు" అని గబగబా చెప్పేశాను.

ఎంతో విచారంగా మాటనంబై మైళ్ళ స్పీడుతో కారు డ్రైవ్ చేసుకుంటూ ఇంటికి వచ్చి "చెల్లీ! చెల్లెమ్మా! నీవు ప్రేమించింది ఒక హంతకుడి కొడుకు నమ్మా. మన నాన్నను పొట్టన పెట్టుకున్న ఒక కిరాతకుడి కొడుకు నమ్మా. అమ్మా, చెల్లీ. మీ పెళ్ళి జరగటానికి వీల్లేదమ్మా. నీవు శోభనాన్ని మరిచిపో, అమ్మా. మరిచిపో..." అంటూ ఏడుస్తూ చెబుతాడు. అప్పటి వరకు స్తంభాన్ని పట్టుకుని డైలాగు మధ్యలో హన్నయ్యా! అ...న్న...య్యా... అంటూ ఆర్తనాదాలు చేస్తున్న హీరోయిన్ ఉన్మాదం పరుగెత్తుకుంటూ వచ్చి నన్ను క్షమించు...చిన్నయ్యా అంటూ కాళ్ళమీద పడిపోతుంది. ఇంతలో వాళ్ళన్నయ్యకి "చెల్లీ. నీవే నా తల్లీ! నలుగురు పెళ్ళి! అనురాగపు మందార పల్లీ!" అంటూ తమ చిల్లాయి నోటికి అడ్డు అందించటం— "అన్నా, నీవే నా కమ్మా నాన్నా, అన్నిటికన్నా మిన్నా, నా కనుపాపవు గదర్యా" అంటూ చిల్లాయి పాడటం— ఇలాంటి గత్తులు ఇరవయ్యో యాభయ్యో జ్ఞాపకం వస్తాయి. ఎక్కడినుంచో ఒక త్రాగుబోతు, అందులో ఒక చెప్పు అనురాగం, ఇంకొక [illegible] శత్రుత్వం రెండూ [illegible] అని తేల్చేశాడు.

వెలుగు జాడ... ఫొటో—బి. వి. రామయ్య. (నిడదవోలు)

సోల్మాడుపడుటాయి. చివరికి అనురాగం గెలుస్తుంది. దానితో "అమ్మా, మధ, నీ కంటి నీరు నే చూడలేనమ్మా. ఏమైనా పరే, శోభనం కాళ్ళమీద పడయినా పరే, అతనితో నీ వివాహం జరిపిస్తా నమ్మా" అంటూ ఎంతో ఎమోషనల్‌గా చెప్తాడు. అంతవరకు అన్నయ్య కాళ్ళ మీద నిద్ర పోతున్న "చెల్లాయి ఉలిక్కి పడి లేచి "అన్నయ్యా! నీ చెంత చల్లని నీడలో" అంటుంది. చెల్లీ! అన్నా! అంటూ [illegible] అయిపోతారు.

ఇదంతా శివనుయి పోయిన తమ్ముడు తిరిగి వచ్చి...అతనాళ్ళ...అంటూ ముగుడుకు [illegible] ఇద్దరికి చెప్పాలు [illegible] శత్రుత్వం రెండూ [illegible] అని తేల్చేశాడు.

"ఛ, బాగుండ లేదు. ఎక్కడా కాబలే డాన్సు లేదు" అన్నాడు విరుత్సాహంగా.

అంతగా కావాలంటే పెళ్ళి పార్టీలో ఎలేంజ్ చేయి అని ఉచిత సలహా ఇచ్చాను.

మరి కొండ వాగుల్లో, ఆకాశపు అంచుల్లో, జలపాతాల్లో ఫిష్, ఫిష్ యుద్ధాలో? అంటూ ప్రత్యక్షానుభవం చూపించాడు.

ఆ ఫోటో తోని, గళం తోని ఈ శత్రుత్వంలో ఏర్పాటు చేద్దాం అని చెప్పాను.

అక్కయ్యా, ఎంతైనా నీవు జీనియస్— అంటూ నా నైపు చాలా గర్వంగా చూశాడు.

విక్టోరియా మహారాణి ప్రాణమే [illegible] అన్నాలి ముందు నా కళ్ళు గుండెలో [illegible] డిక్లేర్ చేశాను. నివినూ రిలీజయిన మొదటి రోజున మొదటి ఆటకి తీవ్రంగా ప్రేమ, రసయుత్రిణారి, అమ్మనన గర్వంతో హాల్లోకి వెడుతున్నట్లు, అమ్మ ఇప్పటినుండే ఊహించుకుంటుంది. లెట్ హర్ హోప్ ది స్మైలర్.

జాహోయ్! నా కథా సాగరంలో కొట్టుకుంటూ అమ్మ ఎదురు [illegible] మొదలెట్టి ఇన్నా [illegible] ఎక్కడ ఎచ్చాను [illegible] ఫిరవాలేదులే, నా డైరీయే కదా

తలుపు మీద దబదబ [illegible] [illegible] [illegible]